ChimataMusic.com
Patha Patala Parnasala

# ఈ మధుమాసంలో.. ఈ దరహాసంలో

చిత్రం: కొండవీటి సింహం (1981)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

ఈ మధుమాసంలో.. ఈ దరహాసంలో

మదిలో కదిలి.. పలికే కోయిల.. బ్రతుకే హాయిగా

ఈ మధుమాసంలో.. ఈ దరహాసంలో

మదిలో కదిలి.. పలికే కోయిల.. బ్రతుకే హాయిగా

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

ఆకాశం అంచులు దాటే ఆవేశం నా గీతం

అందులోని ప్రతి అక్షరము అందమైన నక్షత్రం

ఆ గీతం పలికిన నా జీవితమే సంగీతం

సంగమించు ప్రణయంలో ఉదయరాగ సింధూరం

ప్రేమే పెన్నిధిగా..

దైవం సన్నిధిగా

ప్రేమే పెన్నిధిగా..

దైవం సన్నిధిగా

సమశృతిలో జత కలిసి

ప్రియలయలో అదమరచి.. అనురాగాలు పలికించు వేళా

ఈ మధుమాసంలో..

ఈ దరహాసంలో

మదిలో..

కదిలి..

పలికే కోయిల..

బ్రతుకే హాయిగా

చరణం 2:

అందమైన మన ఇల్లు.. అవని మీద హరివిల్లు

ఋతువులెన్ని మారినా వసంతాలు వెదజల్లు

తెలవారిన సంజెలలో.. తేనెనీటి వడగళ్ళు

జ్ఞాపకాల నీడలలో కరుగుతున్న కన్నీళ్ళు

ChimataMusic.com
Patha Patala Parnasala

ఒకటే ఊపిరిగా

కలలే చూపులుగా

ఒకటే ఊపిరిగా

కలలే చూపులుగా

మనసులలో మనసెరిగి

మమతలనే మధువొలికే.. శుభయోగాలు తిలకించు వేళా

ఈ మధుమాసంలో..

ఈ దరహాసంలో

మదిలో..

కదిలి..

పలికే కోయిల.. బ్రతుకే హాయిగా

ఆ హ హా..హ హా ఆ ఆ హా.. ఓ హొ హో..హొ హో హో